# ఇదం కౌటిల్యం...

కొత్తతరానికి కౌటిల్యుని అర్థశాస్త్రసారం

కె. నరసింహమూర్తి

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఇదం కౌటిల్యం.. | 11 |
| 2. | నేటికీ 'అర్థ'వంతమే | 13 |
| 3. | అబ్బురపరిచే వ్యవసాయం | 15 |
| 4. | పరిశ్రమలకూ పక్కా ప్రణాళిక | 17 |
| 5. | నిస్వార్థమే రాజ ధర్మం | 20 |
| 6. | పటిష్ఠమైన పాలనా వ్యవస్థ | 23 |
| 7. | అంతా లెక్కప్రకారమే... | 26 |
| 8. | ప్రజలను నొప్పించకుండా పన్నులు | 29 |
| 9. | ప్రభువు ధర్మం తప్పితే.... | 31 |
| 10. | ఖజానా కాసులతో నిండాలంటే.... | 33 |
| 11. | వ్యాట్ ఆద్యుడు కౌటిల్యుడు | 36 |
| 12. | సుంకాలతో ధరల స్థిరత్వం | 38 |
| 13. | పటిష్ఠమైన అకౌంటింగ్ బడ్జెటింగ్ | 41 |
| 14. | నైతికత కేంద్రంగా అకౌంటెన్సీ | 44 |
| 15. | అలనాడే ఆర్థిక సర్వేలు | 47 |
| 16. | అధికార వికేంద్రీకరణతో సమర్థపాలన | 50 |
| 17. | బ్రోకర్లకు కౌటిల్య రేఖ | 52 |
| 18. | ఆ పన్నుల పరమార్థమే వేరు | 54 |
| 19. | పౌరులకు ఆధార్ తరహా పాస్‌పోర్ట్ | 56 |
| 20. | రాజైనా, బంటైనా ఒకటే న్యాయం | 58 |

21. మూడంచెల న్యాయవ్యవస్థ 61
22. నేర నిర్ధారణకు గడువు 3 రోజులే 64
23. ఆర్థిక నియమావళి పటిష్ఠం 67
24. సార్వకాలిక విదేశాంగ నీతి 70
25. ఆరు సూత్రాల రణనీతి 73
26. ఏదీ మన ప్రత్యేకత? 76
27. చైనా మిత్రభేదం 78
28. శత్రురాజ్యాల వర్గీకరణ 81
29. విదేశాంగ విధానానికి దూతలే కీలకం 83
30. ఒడంబడికా ఒక ఆయుధమే 86
31. ఉమ్మడి ప్రయోజనమే తలమానికం 88
32. అపజయమే అనివార్యమైతే... 90
33. మిత్రభేదంతో కౌటిల్యునికి నెగిటివ్ ఇమేజ్ 93
34. రక్షణ – యుద్ధనీతి 95
35. రక్షణ బడ్జెట్‌కు కోత తగదు 97
36. సైన్యం – ఉపద్రవాలు 99
37. దండయాత్రలకు 'బేస్' క్యాంప్ 102
38. రణతంత్రంలోనూ ద్రష్ట 105
39. శత్రు శేషం వినాశ హేతువు 108
40. మానవ వనరులకు ఆనాడే పట్టం 111
41. రామాయణం నాటికే భూగోళశాస్త్రం 114
42. కొన్ని సాధారణ సూత్రాలు 117
43. సూక్ష్మంలో కౌటిల్యం 119

# 1. ఇదం కౌటిల్యం..

**పృథివ్యాః లాభే పాలనే చ యావన్త్యర్థశాస్త్రాణి పూర్వాచార్యైః ప్రస్థాపితాని ప్రాయశః తాని సంహృత్య ఏకమిదమ్ అర్థశాస్త్రం కృతమ్.**

(భూమిని సంపాదించడానికి, దానిని పాలించడానికి పూర్వాచార్యులు ఎన్ని అర్థశాస్త్రాలు ప్రచారంలోనికి తీసికొనివచ్చారో వాటిని అన్నింటినీ చాలా వరకు ఒక చోట చేర్చి, అనగా ఆ గ్రంథాలనుంచి విషయాలు సేకరించి, ఈ అర్థశాస్త్రం రచించబడింది.)

కౌటిల్యం.. చాణక్యం.. ఈ పేర్లు పరిచయం లేని భారతీయ విద్యావంతులుండరు. రాజనీతికి పర్యాయంగా పరిగణనలో ఉన్న ఈ పదాలు కౌటిల్యుడు, విష్ణుగుప్తుడు, చాణక్యుడు... పేర్లతో ప్రసిద్ధుడైన ప్రాచీన భారతీయ మేధావికి సంబంధించినవి. క్రీ.పూ. 350–287 మధ్య జీవించిన కౌటిల్యుడు మగధ సామ్రాజ్యాధీశుడు చంద్రగుప్తుని గురువు. ప్రాచీన భారతీయ సమాజాన్ని శతాబ్దాల పాటు ప్రభావితం చేసి సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల నిర్మాణం, నిర్వహణకు కరదీపికగా భాసిల్లిన అర్థశాస్త్రం కౌటిల్యుని రచన. అర్థశాస్త్రం రచనా కాలంపైనే కాకుండా చాణక్యుడు, కౌటిల్యుడు ఒక్కరేనా కాదా అన్న విషయంపై కూడా అనేక వాదవివాదాలున్నాయి. విదేశీ పరిశోధకుల అభిప్రాయం ఎలా ఉన్నా ప్రాచీన భారతీయ చరిత్ర పరిశోధనలో జగజ్జెట్టుల్లాంటి పండితులు అర్థశాస్త్ర రచన క్రీస్తు పూర్వం జరిగిందనే నిర్ధారించారు. ఆ తర్వాత కాలంలో అంటే క్రీ.శ. 200 లోపే కొన్ని చేర్పులు జరిగి ఉండవచ్చన్న అభిప్రాయం కూడా ఉంది. ఏది ఏమైనా రాజ్య నిర్వహణ, ఆర్థిక విధానం, సైనిక వ్యూహాలకు సంబంధించిన బృహత్‌గ్రంథం. ప్రాచీన రాచరిక వ్యవస్థలకే కాదు, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలకు కూడా వర్తించే అనేక అంశాలను ఇందులో చర్చించారు. ప్రాచీన గణరాజ్యాలు అంతరించి కొత్తగా మహా సామ్రాజ్యాలు అవతరిస్తున్న చారిత్రక కాలం అది.

అనితరసాధ్యమైన దూరదృష్టితో కొత్త సామ్రాజ్యాల నిర్మాణ, నిర్వహణకు అవసరమైన అంశాలన్నీ అర్థశాస్త్రంలో కౌటిల్యుడు ప్రస్తావించాడు. ప్రభుత్వ రాబడి,

# 2. నేటికీ 'అర్థ'వంతమే

**చతుర్వర్ణాశ్రమో లోకో రాజ్ఞా దణ్డేన పాలితః,**
**స్వధర్మకర్మాభిరతో వర్తతే స్వేషు వేశ్మసు.**

(తగు విధమైన దండప్రయోగం చేస్తూ రాజుచేత పాలించబడే చతుర్వర్ణ-చతురాశ్రమరూపమైన ఈ లోకం తన ధర్మం పాటిస్తూ తమ ఇండ్లలో సుఖంగా ఉంటుంది.)

చాణక్య నీతికి ఆధునిక సమాజానికి ఏమైనా రిలవెన్స్ ఉందా...? దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ సంఘటన యావత్ దేశాన్ని కుదిపేసింది. అసోంలో నిస్సహాయురాలైన ఒక మహిళను నడివీథిలో కొందరు దుండగులు అనేకమంది సాక్షిగా దారుణంగా పరాభవించడాన్ని చూసి యావత్ దేశం అవమానంతో కుంగిపోయింది. ఇలాంటి సంఘటనలకు మనం నిర్మించుకున్న ఆధునిక పౌరస్మృతులు, న్యాయస్మృతులు ఏం సమాధానం చెపుతాయి? నిర్భయకేసులో దేశమంతా ఛీ కొడుతున్న నిందితుల తరఫున కూడా వకాల్తా తీసుకున్న లాయర్లున్నారు. అసోంలో కళ్లెదుట జరుగుతున్న దారుణాన్ని కొందరు కళ్లప్పగించి చూస్తుండిపోయారు. తల్లిదండ్రులను అనాథలుగా వదిలేస్తున్నవారు, ఆస్తుల కోసం రక్తసంబంధాన్ని కూడా కాలరాస్తున్నవారున్నారు. నాగరిక వ్యవస్థకు ఆలంబనగా నిలిచే విద్య, వైద్యం, న్యాయం, పౌరరక్షణ... ఈ నాలుగు వ్యవస్థల్లోనూ విలువల పతనం పరాకాష్ఠకు చేరింది. ఇదేనా మన నాగరికత, ఇదేనా మన సంస్కృతి. ప్రాచీన భారత చరిత్ర గురించి, వారసత్వాన్ని గురించి మనం గర్వంగా చెప్పుకునే విషయాలన్నీ డొల్లలేనా? ఈ పరిణామాలు దేనికి ఫలశ్రుతి. లోపం ఎక్కడుంది? చరిత్ర మూలాల్లోనా లేక తదనంతర పరిణామాల్లోనా? ఈ రకమైన ఆలోచనల్లోకి వెళ్లినప్పుడు కౌటిల్యుని అర్థశాస్త్రం ఆకట్టుకుంటుంది.

ఒక పౌర సమాజ నిర్మాణ, నిర్వహణకు అవసరమైన సర్వాంగుల గురించి ఈ శాస్త్రం చర్చించింది. అధర్మంగా వ్యవహరించడాన్ని మాత్రమే కాదు, ధర్మాన్ని పాటించకపోవడాన్ని కూడా నేరంగానే అర్థశాస్త్రం పరిగణించింది. సమాజంలో ప్రతి